# 1857 తిరుగుబాటు విఫలమవడానికి ముఖ్య కారణం ఏది?

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ హిస్టరీ**
**ప్రత్యేకం**

## బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు

**1. 1857 సిపాయిల తిరుగుబాటును 'భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించింది ఎవరు?**
ఎ) వి.డి. సావర్కర్
బి) బాల్‌గంగాధర్ తిలక్
సి) మదన్‌లాల్ దింగ్రా
డి) మహాత్మా గాంధీ

**2. 1857 తిరుగుబాటుకు తక్షణ కారణం ఏది?**
ఎ) సాంఘిక వ్యవహారాల్లో బ్రిటిషర్ల జోక్యం
బి) భారతీయ సిపాయిలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం
సి) 1856లో ప్రవేశపెట్టిన ఎన్‌ఫీల్డ్ తుపాకుల్లో కొవ్వు పూసిన తూటాలు ఉపయోగించారనే వదంతి
డి) పైవన్నీ

**3. ఎన్‌ఫీల్డ్ తుపాకీ ఉపయోగించడాన్ని నిరాకరించి, 1857 మార్చి 29న బారక్‌పూర్‌లో బ్రిటిష్ అధికారిని కాల్చి చంపి సిపాయిల తిరుగుబాటుకు బీజం వేసింది ఎవరు?**
ఎ) రామ్ పాండే  బి) మంగళ్‌పాండే
సి) దేశ్‌పాండే  డి) తాంతియా తోపే

**4. చరిత్రకారులు '1857 తిరుగుబాటు' ఏ రోజు, ఏ ప్రాంతంలో ప్రారంభమైందని గుర్తించారు?**
ఎ) మే 10; మీరట్
బి) జనవరి 29; బారక్‌పూర్
సి) జూన్ 10; ఢిల్లీ
డి) జూన్ 5; లక్నో

**5. 1857 తిరుగుబాటుకు సంబంధించిన ప్రధాన ప్రాంతాలు, నాయకులను జతపరచండి.**

| **జాబితా – 1** | **జాబితా – 2** |
|---|---|
| 1) ఢిల్లీ | a) భక్తి ఖాన్ |
| 2) లక్నో | b) బేగం హజ్రత్ మహల్ |
| 3) ఝాన్సీ | c) లక్ష్మీబాయి |
| 4) ఫైజాబాద్ | d) మౌల్వీ అహ్మదుల్లా |
| 5) అర్రాహ్ | e) కున్వర్ సింగ్ |

ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-d, 2-a, 3-e, 4-b, 5-c
డి) 1-c, 2-b, 3-a, 4-e, 5-d

**6. మొగల్ చివరి పాలకుడు 2వ బహదూర్ షా వారసులను హత్య చేసి, ఆ వంశాన్ని అంతం చేసిన బ్రిటిష్ సేనాని ఎవరు?**
ఎ) విలియం టేలర్  బి) నికోల్‌సన్
సి) కెప్టెన్ హడ్సన్  డి) విండ్ హోమ్

**7. లక్ష్మీబాయితో పోరాటం చేసిన బ్రిటిష్ జనరల్ ఎవరు?**
ఎ) హావ్‌లాక్  బి) సర్ హ్యూరోజ్
సి) కాంప్‌బెల్  డి) నికోల్‌సన్

**8. 1857 తిరుగుబాటు ప్రముఖ నాయకులు, వారి అసలు పేర్లకు సంబంధించి కింది వాటిలో సరైన జత ఏది?**
ఎ) నానాసాహెబ్ – గోవింద దోండూపంత్
బి) తాంతియా తోపే – రామచంద్ర పాండురంగ్
సి) లక్ష్మీబాయి – మణికర్ణిక
డి) పైవన్నీ

**9. కింది వారిలో నేపాల్ పారిపోయి, అక్కడే మరణించిన 1857 తిరుగుబాటు నాయకులు ఎవరు?**
ఎ) నానాసాహెబ్
బి) బేగం హజ్రత్ మహల్
సి) ఎ, బి  డి) తాంతియా తోపే

**10. 1844–45లో గడ్కారి తిరుగుబాటు ఎవరికి వ్యతిరేకంగా జరిగింది?**
ఎ) బ్రిటిష్ ప్రభుత్వం
బి) వడ్డీ వ్యాపారులు
సి) స్థానిక రాజులు  డి) ఎ, బి

**11. బ్రిటిష్ సైన్యంలో భారతీయ సిపాయిల తిరుగుబాటు మొదట ఏ ప్రాంతంలో జరిగింది?**
ఎ) లక్నో  బి) వెల్లూరు
సి) బారక్‌పూర్  డి) మీరట్

**12. 1857 తిరుగుబాటు ప్రారంభానికి కొద్ది రోజుల ముందే.. 'భారతీయ ఆకాశంలో చిన్న మబ్బు క్రమంగా పెరుగుతూ బ్రిటిష్ సామ్రాజ్య పునాదులనే కదిలించబోతుంది' అని పేర్కొన్న వ్యక్తి ఎవరు?**
ఎ) లార్డ్ డల్హౌసీ  బి) వి.డి. సావర్కర్
సి) లార్డ్ కానింగ్
డి) దేవేంద్రనాథ్ ఠాగూర్

**13. '1857లో జరిగింది సిపాయిల తిరుగుబాటు కాదు, అది జాతీయ పోరాటం' అని అంగీకరించిన ఆంగ్లేయుడు ఎవరు?**
ఎ) చార్లెస్ ఉడ్  బి) డిజ్రాలి
సి) కానింగ్  డి) ఎలెన్‌బరో

**14. కింది వాటిలో 1857 తిరుగుబాటు ముఖ్య కేంద్రం, బ్రిటిషర్లు మొదటగా పునరాక్రమించుకున్న ప్రాంతం ఏది?**
ఎ) కాన్పూర్  బి) ఝాన్సీ
సి) ఢిల్లీ  డి) లక్నో

**15. 1858 ఏప్రిల్‌లో కింద పేర్కొన్న ఏ నాయకుడిని బంధించడంతో 1857 తిరుగుబాటు ముగిసిపోయినట్లుగా భావిస్తారు?**
ఎ) తాంతియా తోపే
బి) మౌల్వీ అహ్మదుల్లా
సి) నానాసాహెబ్
డి) బేగం హజ్రత్ మహల్

**16. కింద పేర్కొన్నవారిలో 1857 తిరుగుబాటు సమయంలో బ్రిటిషర్లకు విశ్వాసపాత్రుడిగా ఉన్న జమీందార్/ పాలకుడు ఎవరు?**
ఎ) కాశ్మీర్ – గులాబ్ సింగ్
బి) హైదరాబాద్ – సాలార్జంగ్
సి) సింధియా – దినకర్ రాయ్
డి) పైన పేర్కొన్న వారందరూ

**17. 1857 తిరుగుబాటు ప్రధానంగా ఏ ప్రాంతంలో మత పెద్దలైన మౌల్వీలు, పండిట్‌ల ప్రభావానికి లోనైంది?**
ఎ) బిహార్  బి) బెంగాల్
సి) ఉత్తరప్రదేశ్  డి) రాజస్థాన్

**18. ఏ గిరిజన తెగకు చెందినవారు తమ గ్రామాలను గ్రామపెద్దలైన ముండాల నుంచి సిక్కు, ముస్లింలకు మార్చినప్పుడు 1831–32లో తిరుగుబాటు చేశారు?**
ఎ) హోస్  బి) కోల్
సి) భుమిజ్  డి) గోండు

**19. డల్హౌసీ గవర్నర్ జనరల్‌గా ఉన్న కాలంలో 1855–56లో జరిగిన ఏ ఉద్యమాన్ని 'గొప్ప తిరుగుబాటు'గా పేర్కొంటారు?**
ఎ) సంతాల్ తిరుగుబాటు
బి) ఖోండ్ తిరుగుబాటు
సి) చెంచు తిరుగుబాటు
డి) కోయ తిరుగుబాటు

**20. 1829లో అస్సాంలో జరిగిన 'ఖాసీ తిరుగుబాటు'కు ముఖ్య కారణం ఏమిటి?**
ఎ) పన్నులు పెంచడం
బి) అస్సాం, సిల్హట్‌ను కలుపుతూ రహదారి నిర్మాణం కోసం ఉద్యోగాల నియామకం
సి) జమీందార్ల దురాగతాలు
డి) వడ్డీ వ్యాపారుల అకృత్యాలు

**21. 'కోల్'లు బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఎప్పుడు తిరుగుబాటు చేశారు?**
ఎ) 1828  బి) 1839
సి) 1844–48  డి) పైవన్నీ

**22. నీలి మందు రైతుల దుస్థితిని వివరిస్తూ 'నీలిదర్పణ్' నాటకాన్ని రాసింది ఎవరు?**
ఎ) దీనబంధుమిత్ర
బి) నారాయణ మెఖండే
సి) ఎస్.ఎ. డాంగే
డి) ఎస్.ఎన్. బెనర్జీ

**23. 1875లో పుణే, అహ్మద్ నగర్ కేంద్రాలుగా వ్యవసాయదారుల నిరసన (దక్కన్ తిరుగుబాటు) ప్రధానంగా ఎవరికి వ్యతిరేకంగా జరిగింది?**
ఎ) బ్రిటిష్ ప్రభుత్వం
బి) వడ్డీ వ్యాపారులు
సి) జమీందార్లు
డి) విదేశీ ఉద్యానవనదార్లు

**24. మోప్లా తిరుగుబాటు ఏ ప్రాంతంలో జరిగింది?**
ఎ) తమిళనాడు  బి) కర్ణాటక
సి) కేరళ  డి) మహారాష్ట్ర

**25. ఏ గిరిజన నాయకుడిని అతడి అనుచరులు 'దేవుడి అవతారం'గా, 'ప్రపంచ పిత'గా భావించారు?**
ఎ) బుద్ధో భగత్  బి) కన్హు
సి) బిర్సాముండా  డి) ఉమ్జి నాయక్

**26. పాగల్ పంథీ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి.. కౌలుదార్లు, భూస్వాములను జమీందార్లకు వ్యతిరేకంగా ప్రోత్సహించిన నాయకుడు ఎవరు?**
ఎ) మజ్నూ షా  బి) టిప్పు షా
సి) దాదుమియా  డి) కరం షా

**27. తిరుగుబాట్లు, అవి జరిగిన ప్రాంతాలను జతపరచండి.**
**జాబితా – 1**
1) కుకా తిరుగుబాటు
2) కుకీ తిరుగుబాటు
3) పాయకా తిరుగుబాటు
4) రామోసిస్ తిరుగుబాటు
5) కట్టబ్రహ్మన తిరుగుబాటు
**జాబితా – 2**
a) పంజాబ్
b) మణిపూర్
c) ఒరిస్సా
d) పుణే (మహారాష్ట్ర)
e) తిరునల్వేలి (తమిళనాడు)
ఎ) 1-a, 2-b, 3-c, 4-d, 5-e
బి) 1-e, 2-d, 3-c, 4-b, 5-a
సి) 1-d, 2-a, 3-b, 4-c, 5-e
డి) 1-c, 2-d, 3-e, 4-a, 5-b

**28. పీష్వా పదవిని రద్దు చేయడంతో పీష్వా దళంలోని కింది తరగతి పోలీసులు చిత్తూరు సింగ్ ఉమాజీ నాయకత్వంలో తిరుగుబాటు చేశారు. దీన్ని ఏమని పిలుస్తారు?**
ఎ) సతారా అల్లర్లు
బి) రామోసిస్ తిరుగుబాటు
సి) సంబల్‌పూర్ తిరుగుబాటు
డి) వేలుతంబి తిరుగుబాటు

**29. పుల్లరి తిరుగుబాటుకు ఎవరు నాయకత్వం వహించారు?**
ఎ) కట్టబ్రహ్మన  బి) కిట్టూరు చెన్నమ
సి) కన్నెగంటి హనుమంతు
డి) సురేంద్రసాయి

**30. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం అల్లూరి సీతారామరాజు 'రంపా తిరుగుబాటు'ను ఏ కాలంలో సాగించారు?**
ఎ) 1921-22  బి) 1922-24
సి) 1924-26  డి) 1920-21

**31. కింది వాటిలో బెంగాల్ ప్రాంతంలో జరిగిన జమీందారీ వ్యతిరేక తిరుగుబాటు ఏది?**
ఎ) పాబ్నా తిరుగుబాటు
బి) తెభాగా తిరుగుబాటు
సి) ఎ, బి
డి) పైవేవీ కావు

**32. రైతుల తిరుగుబాట్ల ఫలితంగా చేసిన చట్టాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) డెక్కన్ అగ్రికల్చరిస్ట్ రిలీఫ్ యాక్ట్– 1879
బి) బెంగాల్ కౌలుదార్ల చట్టం–1885
సి) పంజాబ్ భూ అన్యాక్రాంత చట్టం – 1902
డి) పైవన్నీ

**33. మోప్లాలు (ముస్లిం రైతులు) తిరుగుబాటు చేయడానికి ప్రధాన కారకులు ఎవరు?**
ఎ) బ్రిటిష్ అధికారులు
బి) రెవెన్యూ పాలకులు
సి) జెన్మీలు అనే హిందూ భూస్వాములు
డి) పైన పేర్కొన్న వారందరూ

**34. గాంధీజీ భారతదేశంలో నిర్వహించిన తొలి సత్యాగ్రహమైన 'చంపారన్ సత్యాగ్రహం'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) చంపారన్ బిహార్‌లో ఉంది
బి) రైతులు వారి పంట భూముల్లో 1/3 వ భాగంలో నీలిమందు పండించాలనే 'తీన్ కథియా' విధానానికి వ్యతిరేకంగా దీన్ని నిర్వహించారు
సి) గాంధీజీ పోరాట ఫలితంగా తీన్ కథియా విధానాన్ని రద్దు చేశారు
డి) పైవన్నీ

**35. భూమిశిస్తు పెంపునకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన నిరసనకు మద్దతుగా గాంధీజీ 1918లో 'ఖేడా సత్యాగ్రహం' చేశారు. ఈ ప్రాంతం ఎక్కడ ఉంది?**
ఎ) గుజరాత్  బి) మహారాష్ట్ర
సి) బెంగాల్  డి) ఉత్తరప్రదేశ్

**36. రైతులకు సహాయకంగా 'బార్డోలి సత్యాగ్రహం'ను విజయవంతంగా నిర్వహించిన కాంగ్రెస్ ప్రముఖ నాయకులు ఎవరు?**
ఎ) మహాదేవ దేశాయ్
బి) సర్దార్ పటేల్  సి) జె.బి. కృపలాని
డి) రాజేంద్రప్రసాద్

**37. గాంధీ యుగంలో జరిగిన ప్రముఖ సత్యాగ్రహ ఉద్యమాల్లో ఒకటైన 'చీరాల–పేరాల' ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించారు?**
ఎ) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
బి) కొండా వెంకటప్పయ్య
సి) పర్వతనేని వీరయ్యచౌదరి
డి) గాడిచర్ల హరిసర్వోత్తమరావు

**38. కింది వాటిలో 19వ శతాబ్దంలో జరిగిన, 1857 తిరుగుబాటు కంటే ప్రణాళికావంతంగా నిర్వహించిన ఉద్యమం ఏది?**
ఎ) వహాబీ ఉద్యమం
బి) సన్యాసి ఉద్యమం
సి) ముండా తిరుగుబాటు
డి) సంతాల్ తిరుగుబాటు

**39. బ్రిటిషర్ల పాలనకు వ్యతిరేకంగా 'వాఘేరా తిరుగుబాటు' ఏ ప్రాంతంలో చేశారు?**
ఎ) ఖాందేష్  బి) సౌరాష్ట్ర
సి) అహ్మదాబాద్  డి) పుణే

**40. బ్రిటిషర్ల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ముస్లిం ఫకీర్లను ఏకం చేసిన మొదటి నాయకుడు ఎవరు?**
ఎ) అబ్దుల్ అజీజ్  బి) మజ్నూ షా
సి) చిరాగ్ ఆలీ  డి) దాదుమియా

**41. బ్రిటిషర్ల పాలనా కాలంలో 19వ శతాబ్దం మధ్య వరకూ అనేక రకాల తిరుగుబాట్లు చెలరేగాయి. కానీ, కింద పేర్కొన్న వాటిలో ఏ రకమైన తిరుగుబాట్లు జరగలేదు?**
ఎ) రైతు పోరాటాలు
బి) న్యాయ పోరాటాలు
సి) గిరిజన తిరుగుబాట్లు
డి) జమీందారీ తిరుగుబాట్లు

**42. 1857 తిరుగుబాటు సమయంలో రెండో బహదూర్‌షా ముఖ్య సలహాదారు ఎవరు?**
ఎ) హకీమ్ అసనుల్లా
బి) భక్తా ఖాన్
సి) రూప్‌చంద్
డి) జవాన్ భక్త్

**43. 1857 తిరుగుబాటు విఫలమవడానికి ముఖ్య కారణం ఏది?**
ఎ) నిధుల కొరత
బి) ఆయుధాల కొరత
సి) ఐక్యత, ఆధునికత, ముందుచూపు లోపించడం
డి) స్వదేశీయుల మద్దతు లేకపోవడం

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 2) సి | 3) బి | 4) ఎ | 5) ఎ |
| 6) సి | 7) బి | 8) డి | 9) సి | 10) డి |
| 11) బి | 12) సి | 13) బి | 14) సి | 15) ఎ |
| 16) డి | 17) ఎ | 18) బి | 19) ఎ | 20) బి |
| 21) డి | 22) ఎ | 23) బి | 24) సి | 25) సి |
| 26) బి | 27) ఎ | 28) బి | 29) సి | 30) బి |
| 31) సి | 32) డి | 33) సి | 34) డి | 35) ఎ |
| 36) బి | 37) ఎ | 38) ఎ | 39) బి | 40) బి |
| 41) బి | 42) ఎ | 43) సి | | |

